# దిక్కుతోచని స్థితిలో టీడీపీ

విజయవాడ, ఫిబ్రవరి 15 (న్యూస్ పల్స్) తెలుగుదేశం పార్టీకి ఇప్పుడు సంకట దుస్థితి. పొత్తు విషయంలో ఎటూ తేల్చుకోలేని పరిస్థితి. పొత్తు ఉండాలి కానీ.. మెజారిటీ సీట్లు వదులుకునే పరిస్థితిలో టిడిపి లేదు. అయితే జనసేన, బిజెపి మాత్రం సీట్ల విషయంలో పట్టుదలతో ఉన్నాయి. మెజారిటీ సీట్లు డిమాండ్ చేస్తున్నాయి. వాటిని ఇస్తేనే పొత్తు అని తేల్చి చెబుతున్నాయి. దీంతో చంద్రబాబు ఎటూ తేల్చుకోలేకపోతున్నారు. సీట్లు ఇస్తామని చెప్పడం లేదు. ఇవ్వమని చెప్పడం లేదు. లోలోపల సతమతమవుతున్నారు. ఒకవేళ వారు అడిగిన అన్ని సీట్లు ఇస్తే పార్టీలో తిరుగుబాటు తప్పదని భావిస్తున్నారు. బిజెపి నేతల ఆహ్వానం మేరకు చంద్రబాబు ఢిల్లీ వెళ్లారు. అమిత్ షా, జేపీ నడ్డాలతో సమావేశం అయ్యారు. కొన్ని ప్రతిపాదనల విషయం తెలుసుకున్నారు. కానీ అటు తరువాత ఈ చర్చల్లో పురోగతి నిలిచిపోయింది. ఎక్కడా చర్చలు జరుపుతున్న దాఖలాలు కనిపించడం లేదు. అయితే ఇదే సమయంలో కాపు సంక్షేమ సంఘం ప్రతినిధి హరి రామ జోగయ్య లేఖలు విడుదల చేస్తున్నారు . పొత్తు కుదరాలంటే జనసేనకు భారీగా సీట్లు ఇవ్వాల్సిందేనని తేల్చి చెబుతున్నారు. అయితే ఈ లేఖలు.. బిజెపి చెబుతున్న లెక్కలకు దగ్గరగా ఉండడంతో అందరిలో అనుమానాలు ప్రారంభమయ్యాయి. ఈ లేఖల వెనుక బిజెపి హస్తము ఉందన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి. కేవలం జనసేన, టిడిపి మధ్య విభేదాలు సృష్టించేందుకు బిజెపి ప్రయత్నిస్తోందని.. తద్వారా పొత్తులో భాగంగా మెజారిటీ సీట్లు దక్కించుకోవాలని చూస్తుందన్న అభిప్రాయం వినిపిస్తోంది. బిజెపి అగ్రనేతలు మూడు అంశాలతో పొత్తుకు సిద్ధపడుతున్నారని తెలుస్తోంది. బిజెపి, జనసేనకు 60 అసెంబ్లీ స్థానాలు, పది పార్లమెంట్ స్థానాలు, ముఖ్యమంత్రి పదవి షేరింగ్ వంటి షరతులు పెట్టినట్లు ప్రచారం జరుగుతోంది. అయితే దీనికి టిడిపి క్యాడర్ ఒప్పుకోదని చంద్రబాబుకు తెలుసు. అన్ని సీట్లు ఇచ్చేందుకు చంద్రబాబు కూడా మనసు రాదు. అదే జరిగితే ఓట్ల బదలాయింపు సక్రమంగా జరగదని కూడా చంద్రబాబు భయపడుతున్నారు. అందుకే ఎలా ముందుకెళ్లాలో తెలియక గుంభనంగా ఉన్నారు. ఇంతవరకు వచ్చి పొత్తులు కుదరకపోతే బిజెపి నుంచి ఎదురయ్యే పరిణామాలు కూడా తెలుసు. అందుకే పొ త్తు వద్దని చెప్పలేరు. ఉండాలంటే ఎక్కువ సీట్లు వదులుకోవాల్సి ఉంటుంది. అందుకే చంద్రబాబు ఎటూ తేల్చుకోలేకపోతున్నారు. మరి ఈ సమస్య నుంచి ఎలా బయటపడతారో చూడాలి.

# సీట్లపై పీటముడి వీడేది ఎప్పుడు

ఏలూరు, ఫిబ్రవరి 15 (న్యూస్ పల్స్)పొత్తు రాజకీయాలు టీడీపీ–జనసేన నాయకులకు తలనొప్పిగా మారుతున్నాయా? సీట్ల సర్దుబాటులో రెండు పార్టీలు కుస్తీ పడుతుంటే.. ముచ్చటగా మూడో పార్టీ చేరి పరిస్థితిని మరింత సంక్లిష్టం చేస్తున్నాదా? సీట్లపై పీటముడి వీడేది ఎప్పుడు? ఎన్నికలకు సిద్ధమయ్యేది ఎప్పుడు?టీడీపీ–జనసేన పొత్తు రెండు పార్టీల్లోని ఆశావహులకు టెన్షన్‌గా మారుతోంది. పొత్తుల్లో ఎవరి సీటు త్యాగం చేయాలో తెలియని పరిస్థితుల్లో నేతలు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు. ముఖ్యంగా జనసేన పార్టీ బలంగా ఉన్న గోదావరి జిల్లాలో ఈ పరిస్థితి మరింత ఎక్కువగా ఉంది. జనసేన పొత్తుతో టీడీపీలో బలమైన నేతలు తమ సీట్లు త్యాగం చేయాల్సిన పరిస్థితి రావడం.. అధిష్టానం ఏ విషయంపైనా క్లారిటీ ఇవ్వకపోవడంతో భవిష్యత్‌పై బెంగ పెట్టుకుంటున్నారు టీడీపీలోని ముఖ్యనేతలు. పొత్తుల్లో ఉంగుటూరు, భీమవరం స్థానాలను జనసేన కోరుకుంటున్నదనే వార్తలు టీడీపీలో హీట్ పుట్టిస్తున్నాయి. భీమవరంలో జనసేనాని పవన్ పోటీ చేయనుండటంతో ఆ సీటుపై పెద్దగా పేచీ లేకపోయినా, ఉంగుటూరులో టీడీపీలో ప్రధాన నేత సీటుకు ఎర్త్ పెట్టేలా జనసేన పావులు కదుపుతుండటంతో రాజకీయం ఆసక్తికరంగా మారింది. ఉంగుటూరులో టీడీపీ ఇన్‌చార్జిగా మాజీ ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు వ్యవహరిస్తున్నారు. ఈయన ప్రస్తుతం ఏలూరు జిల్లా టీడీపీ అధ్యక్ష బాధ్యతలు చూస్తున్నారు. గత ఎన్నికల్లో పోటీ చేసిన వీరాంజనేయులుకు 61 వేల ఓట్లు వచ్చాయి. అవే ఎన్నికల్లో ఈ స్థానం నుంచి జనసేన తరఫున పోటీ చేసిన పత్సమట్ల ధర్మరాజుకు కేవలం 10వేల ఓట్లు వచ్చాయి. ఇప్పుడు పొత్తుల్లో భాగంగా ఉంగుటూరును తమకు కేటాయించాలని జనసేన ప్రతిపాదిస్తుండటంతో టీడీపీలో అలజడి పెరిగిపోతోంది. ఇరు పార్టీల మధ్య పొత్తులపై అవగాహన కురిరిన తర్వాత రెండు పార్టీల నేతల సమన్వయంతోనే కార్యక్రమాలు నిర్వహిస్తున్నా, సీటు వరకు వచ్చేసరికి రెండు పార్టీల మధ్య అభద్రత కనిపిస్తోంది. గత ఎన్నికల్లో ఓడిన మరునాడు నుంచే ప్రజలకు అందుబాటులో ఉన్న తనను పొత్తుల్లో ఎక్కడ తప్పిస్తారోనని మాజీ ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు టెన్షన్ పడుతున్నారు. ఇదే సమయంలో తమ పార్టీ గ్రాఫ్ బాగా పెరిగిందని, పొత్తుల్లో ఉంగుటూరు తమకే కేటాయించాలని జనసేన నేత ధర్మరాజు వాదిస్తున్నారు. ఈయన కూడా గత నాలుగున్నరేళ్లుగా సామాజిక సేవ కార్యక్రమాలతో నియోజకవర్గ ఓటర్లకు దగ్గరవడంతో రాజకీయం ఆసక్తిక రంగా మారింది. ఇక ఈ రెండు పార్టీలతో జట్టుకట్టే ప్రయ త్నాల్లో ఉన్న బీజేపీ కూడా ఉంగుటూరు సీటుపై కర్చీఫ్ వేసేందుకు సిద్ధమవుతుండటంతో మరింత వేడి పెరిగింది. ఉంగుటూరుకు చెందిన బీజేపీ మహిళా నేత, ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మాలతీరాణి కూడా టికెట్ ఆశిస్తున్నారు. టీడీపీతో పొత్తు కుదిరితే ఉమ్మడి జిల్లాలో ఒక పార్లమెంట్, ఒక అసెంబ్లీ సీటును బీజేపీకి కేటాయించాస్తారని.. ఆ ఒక్క అసెంబ్లీ సీటు ఉంగుటూరేనని అంటున్నారు మాలతీరాణి. దీంతో పొత్తు రాజకీయం స్థానిక టీడీపీ పెద్దలకు తల నొప్పిగా మారింది. ఏ విధం గా చూసుకున్నా, జనసేన, బీజేపీ నేతల కన్నా, టీడీపీయే ఉంగుటూరులో స్ట్రాంగ్‌గా ఉన్నందున అధిష్టానం ఆచితూచి నిర్ణయం తీసుకోవా లని కోరుతున్నారు

# నేను వైసీపీలోనే ఉంటా



నెల్లూరు, ఫిబ్రవరి 15 (న్యూస్ పల్స్)నెల్లూరు ఎంపీ, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి పార్టీ మారుతున్నారంటూ రెండు రోజుల నుంచి ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే టీడీపీ నాయకులతో చర్చలు పూర్తయ్యాయని, ఒకటి రెండు రోజుల్లో టీడీపీలో చేరడం ఖాయమంటూ ఊహాగానాలు వ్యాప్తి చెందాయి. ఈ వార్తలు, ఊహాగానాలకు చెక్ చెప్పారు ఆదాల ప్రభాకర్ రెడ్డి. తాను పార్టీ మారుతున్నానంటూ జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని ఆయన స్పష్టం చేశారు. తాను వైసీపీలో కొనసాగుతున్నట్టు ఆదాల వెల్లడించారు. పార్టీ మారుతున్నానంటూ గడిచిన ఏడాది కాలం నుంచి ప్రచారం చేస్తున్నారని, ఇదంతా అవాస్తవమని ఆదాల స్పష్టం చేశారు. ఈ మేరకు మీడియా సమావేశాన్ని బుధవారం ఏర్పాటు చేసిన ప్రచారాన్ని ఖండించారు. ఏడాది నుంచి పార్టీ మారడం లేదంటూ తాను చెబుతున్నానని, అయినా కొందరు కావాలనే దుష్ప్రచారం చేస్తున్నట్టు పేర్కొన్నారు. సీఎం జగన్ ఎక్కడ నుంచి పోటీ చేయమంటే అక్కడి నసుంచి పోటీ చేస్తానని ఆదాల వివరించారు. అసెంబ్లీయా, పార్లమెంట్ బరిలోనా అన్నది అధినేతను కలిసి తరువాత క్లారిటీ ఇస్తానని ఆదాల ప్రభాకర్ రెడ్డి వెల్లడించారు. పార్టీలో నెలకొన్న అసంతృప్త పరిణామాలపైనా ఆదాల ఈ సందర్భంగా స్పందించారు. అసంతృప్త నేతలను తాను స్వయంగా కలిసి నచ్చజెప్పే ప్రయత్నం చేసినా చర్చలు ఫలించలేదన్నారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మాగుంట శ్రీనివాసులు రెడ్డిని కలిసి నచ్చజెప్పే ప్రయత్నం చేసినట్టు ఆదాల తెలిపారు. వేమిరెడ్డి తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, మాగుంట మాత్రం కాస్త సానుకూలంగా స్పందించారని ఎంపీ ఆదాల మీడియా ముఖంగా వెల్లడించారు. తనపై వస్తున్న రూమర్స్‌ను ఎవరూ నమ్మవద్దని ఆయన వెల్లడించారు. కొంత మంది కావాలనే తనపై ప్రచారం చేస్తున్నారని, రోజూ మీడియా ముందుకు వచ్చి వివరణ ఇచ్చుకోలేనని స్పష్టం చేశారు. ఉమ్మడి నెల్లూరు జిల్లా వైసీపీ నేతలు టీడీపీలో చేరిపోతున్నారు. గతంలోనే ముగ్గురు ఎమ్మెల్యేల టీడీపీ వైపు చేరగా..తాజాగా వైసీపీ ఎంపీ అభ్యర్థిగా నిర్ణయించిన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కూడా టీడీపీలో చేరేందుకు చంద్రబాబుతో సమావేశం అయ్యారని చెబుతున్నారు, ఇక ఆదాల ప్రభాకర్ రెడ్డి కూడా పార్టీ మారుతారని ప్రచారం జరడంతో.. . సీఎం జగన్ మరో పార్టీ నేత ఆనం విజయ్ కుమార్ రెడ్డిని రెడీ చేసుకున్నారు. అయితే అదాల పై మాత్రం నమ్మకం పెట్టుకోలేకపోతున్నారు. గత ఎన్నికలకు ముందు ఆయన టీడీపీలో ఉండేవారు. టీడీపీ రూరల్ అభ్యర్థిగా ప్రచారం కూడా ప్రారంభించారు. కానీ ప్రభుత్వం నుంచి రావాల్సిన బిల్లులు వచ్చిన తర్వాత ఆయన వైసీపీలో చేరిపోయి.. ఎంపీగా పోటీ చేశారు.

# రాజధాని రాజకీయం...



విజయవాడ, ఫిబ్రవరి 15 (న్యూస్ పల్స్) ఆంధ్రప్రదేశ్‌లో అతి పెద్ద రాజకీయ ఇష్యూగా రాజధాని అంశం ఎన్నికల్లో హాట్ టాపిక్ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఏపీలో వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అనేక రకాలైన లేనిపోని సమస్యలను నెత్తి మీదకు తెచ్చుకున్నారు. అలా తెచ్చుకున్న వాటిలో మొట్టమొదటిది మూడు రాజధానుల అంశం. ఎక్కడో సౌతాఫ్రికాలో మూడు రాజధానులు ఉన్నాయని ఏపీలోనూ అమలు చేస్తామని ఏవో రెండు సంస్థలతో నివేదికలు తెప్పించుకుని అప్పటికప్పుడు తీర్మానాలు చేసేశారు. కానీ నాలుగేళ్లు దాటినా ఒక్క అడుగు ముందుకు వేయలేకపోయారు సరి కదా..ఉన్న రాజధాని అమరావతిని దాదాపుగా నిర్వీర్యం చేశారు. ఇప్పుడు ఏపీ రాజధాని ఏదీ అంటే.. ఏమీ చెప్పలేని పరిస్థితుల్లో ఉన్నారు. అందుకే హైదరాబాద్ అని చెప్పుకుంటే బాగుంటుందని అనుకున్నారేమో కానీ.. ఏపీకి రాజధాని కట్టుకునే స్థోమత లేదు కాబట్టి ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ ను కొనసాగించాలని కోరుతామని ఆ పార్టీ ముఖ్య నేతల్లో ఒకరయిన వైవీ సుబ్బారెడ్డి ప్రకటించారు. ఇది రెండు రాష్ట్రాల తెలుగు ప్రజల్లో మరింత చర్చనీయాంశం అవుతోంది. ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతి ఎందుకు వద్దో ఏపీ ప్రభుత్వం ప్రజలకు చెప్పలేకపోయింది. అమరావతిని శ్మశానం అన్నారు.. అవినీతి అన్నారు.. మరొకటి అన్నారు... అక్కడేమీ లేవు అంతా గ్రాఫిక్సే అన్నారు. అయితే అమరావతిలోనే ఐదేళ్ళుగా పరిపాలన సాగుతోంది. అసెంబ్లీ, హైకోర్టు, సచివాలయం.. మంత్రుల కార్యాలయాలు అన్నీ ఉన్నాయి. ప్రభుత్వం మరే ముందు 45 వేల కోట్ల రూపాయల విలువైన పనులు రేయింబువళ్లు జరుగుతూ ఉండేవి. పెద్ద పెద్ద హౌసింగ్ ప్రాజెక్టులు దాదాపుగా పూర్తయ్యే స్టేజ్‌కు వచ్చాయి. అన్నింటినీ నిలిపివేశారు. అన్నీ పాడుబడిపోయాయి. అలా వదిలేశారు. కానీ అమరావతి రాజధానిగా ఎందుకు వద్దో మాత్రం ప్రజలకు క్లారిటీగా చెప్పలేకపోయారు. ఏపీకి రాజధాని లేదన్నది అబద్దం. ఏపీకి రాజధానిగా అమరావతిని నిర్ణయించారు. ఇది ఏకగ్రీవంగా జరిగిన నిర్ణయం. అప్పట్లో టీడీపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకునేటప్పుడు ఒక్క చోట కూడా.. తమ ప్రాంతానికి రాజధాని కావాలని ఉద్యమాలు జరగలేదు. కనీసం డిమాండ్లు రాలేదు. అందరూ ఏకగ్రీవంగా రాజధానికి మద్దతు తెలిపారు. ఇప్పుడు సీఎంగా ఉండి అమరావతిని నిర్వీర్యం చేసిన సీఎం జగన్ కూడా.. అసెంబ్లీలో ఆమోదం తెలిపారు. అమరావతికి మద్దతిస్తున్నానన్నారు. అంతకు ముందు రాజధాని నిర్మాణంలో ఆయన ఆలోచనలు కూడా అలాగే ఉన్నాయని వీడియోలు ఉన్నాయి. దీంతో అమరావతికి ఎలాంటి సమస్యా ఉండదనుకున్నారు. ఎన్నికల సమయంలో సీఎం జగన్ తనకు రాజధాని మార్చే ఉద్దేశం లేదనే అందరికీ చెప్పారు. రాజధాని అమరావతిగానే ఉంటుందని కావాలంటే మేనిఫెస్టోలనేపెడతామని మేనిఫెస్టో కమిటీ చైర్మన్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు కూడా చెప్పారు. కానీ అధికారంలోకి చేతిలోకి వచ్చిన తర్వాత సీఎం జగన్ అమరావతి అంతు చూశారు. నిజానికి సీఎం జగన్ రెండో సారి కాకండా... 2014లో అయిన ముఖ్యమంత్రి అయి ఉంటే.. మూడు రాజధానులు కాదు.. ఏడు రాజధానులు అన్నా.. న్యాయపరంగా ఎలాంటి చిక్కులు వచ్చి ఉండేవి కాదు. ఎందుకంటే.. రాజధాని నిర్ణయం అప్పటికీ రాష్ట్రం చేతుల్లో ఉంది. మొదట ఏర్పడే ప్రభుత్వానికి ఆ అవకాశం వచ్చింది. రాజధాని విషయంలో ఎలాంటి చట్టాలు లేవు. కానీ ఆ అవకాశం జగన్ కు రాలేదు. చంద్రబాబుకు వచ్చింది. చంద్రబాబు ప్రభుత్వం అందరితో చర్చించి.. ఏకగ్రీవంగా అమరావతిని ఖరారు చేసింది. జగన్ కూడా అసెంబ్లీలో ఒప్పుకున్నారు. ఆ మెరకు చట్టం చేసి సీఆర్డీఏను ఏర్పాటు చేసి.. రైతుల వద్ద నుంచి ల్యాండ్ పూలింగ్ చేసి అమరావతి నిర్మాణం ప్రారంభించారు. ఇలాంటి సమయంలో అధికారంలోకి వచ్చిన జగన్ మూడు రాజధానులు అన్నారు. మరి రాజధానికి భూములిచ్చిన రైతుల సంగతేంటి ?. చట్ట ప్రకారం వారికి చేయాల్సింది చేయకుండా.. వారిని రోడ్డున పడేస్తామంటే.. రాజ్యాంగం ఎలా ఊరుకుంటుంది ?. అదే జరిగింది. సీఎం జగన్ మూడు రాజధానులు చట్ట విరుద్ధం కాబట్టి ఒక్క అడుగు ముందుకు వేయలేకపోయారు. అదే చట్టబద్ధంగా రైతులందరికీ పరిహారం చెల్లించేసి ఉంటే.. మూడు కాదు. ఎన్ని రాజధానులు అయినా పెట్టుకునే అవకాశం ఉంటుంది. కానీ అటు రైతులకు పరిహారం ఇవ్వకుండా.. ఇటు వారి భూముల అమ్మకాలు, పంచేయడాలు చేసి.. రాజధానిని మాత్రం అక్కడ ఉంచను అంటే న్యాయస్థానాల్లో ఎలా నిలబడుతుంది. మూడు రాజధానులు ఏర్పాటు చేస్తామని చెప్పి గత ఎన్నికలకు ముందు జగన్ మోహన్ రెడ్డి ప్రచారం చేసి ఉంటే ఇంత వ్యతిరేకత వచ్చి ఉండేది కాదు.కానీ ఆయన అమరావతికే మద్దతు పలికి అదికారంలోకి వచ్చాక మాట మార్చారు.

# విద్యారత్న అవార్డు ప్రధానం

కమాన్ పూర్ ఫిబ్రవరి 15 రాయలసీమ సమయం ప్రతినిధి : గోదావరిఖని పట్టణం లో ఈ నెల 4వ తేదీ ఆదివారం రోజున ఆర్ సి ఓ క్లబ్ లో వైద్య, విద్య, సామాజిక సేవ, సాహిత్య కళ రంగాలలో విశిష్ట సేవ అందిస్తున్న వారికీ బిట్ –బిట్ డాన్స్ అకాడమీ దేవా కళా బృందం వారు తెలంగాణ రాష్ట్ర పురస్కారాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 35 సంవత్సరాలుగా విద్య రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న మందమర్రి అంగడిబజార్ కుచెందిన ప్రశాంతి విద్యానికేతన్ స్కూల్ వ్యవస్థాపకులు అనవేన వెంకటరమణి –శంకర్ గార్లకు విద్య రత్న అవార్డు అందచేసి శాలువా తో సత్కరించడం జరిగింది, ఈ కార్యక్రమం లో రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ,నక్షత్రన్నా చెర్మెన్ కాంపాటి అనిల్, బిట్ బిట్ డాన్స్ అకాడమీ దేవా కళా బృందం వ్యవస్థాపకులు తుమ్మల విజయ్, గ్రాండ్ మాస్టర్ పులిపాక దేవేందర్, డాన్స్ మాస్టర్ వీర్ల ప్రశాంత్, తెలంగాణ ధూమ్ దాం అంతడుపుల నాగరాజు , జబర్దస్త్ ఫేమ్ వెంకీ మంకి, యూట్యూబ్ స్టార్ వర్షిణి, మ్యాజిక్ రాజ, గోదావరిఖని కళా సంఘాల అధ్యక్షులు కనకం రమణయ్య పాల్గొన్నారు.


**ఎల్&టి ఫైనాన్స్ హోల్డింగ్స్ లిమిటెడ్**
(గతంలో, డిసెంబరు 4, 2023 నుంచి ఎల్&టి ఫైనాన్స్ హోల్డింగ్స్‌తో అబ్జార్ప్షన్ ద్వారా విలీనం రూపంలో స్కీమ్ ఆఫ్ అమాల్గమేషన్ కింద ఎల్&టి ఫైనాన్స్ లిమిటెడ్).
**రిజిస్టర్డ్ ఆఫీసు**: ఎల్&టి ఫైనాన్స్ హోల్డింగ్స్ లిమిటెడ్, బృందావన్ బిల్డింగ్, ప్లాట్ నం. 177, కలీనా, సి.ఎస్.టి రోడ్డు, మెర్సిడెస్ షోరూమ్ దగ్గర, సాంతాక్రూజ్ (ఈస్ట్), ముంబయి – 400 098.
**సిఐఎన్ నం**: L67120MH2008PLC181833
**బ్రాంచ్ ఆఫీస్**: విజయవాడ

L&T Finance

**తనఖాగా ఉంచిన ఆస్తి విక్రయానికి బహిరంగ వేలం**

ఆర్థిక ఆస్తుల సెక్యూరిటైజేషన్ మరియు పునర్నిర్మాణం మరియు సెక్యూరిటి ఇంటరెస్ట్ చట్టం, 2002 (2002లోని 54) అమలు కింద మరియు సదరు చట్టం కింద దఖలైన అధికారాలను వినియోగించుకుని ఎల్&టి ఫైనాన్స్ హోల్డింగ్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి తన బకాయిలను మరియు తదుపరి వడ్డీ, చార్జీలు మరియు ఖర్చులు తదితర వాటిని రికవరి చేసేందుకు ఈ కింది ఆస్తిని **"ఎక్కడ ఉన్నది అక్కడ ప్రాతిపదికన" మరియు "ఏ స్థితిలో ఉన్నది ఆ స్థితి"**లో **"బహిరంగ వేలం"** ద్వారా వేలం నిర్వహిస్తున్నారు.

| రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత పేరు | సెక్యూరిటిగా ఉంచిన ఆస్తి | లోన్ అకౌంట్ నంబరు | భౌతిక స్వాధీనం చేసుకోవడమైనది | ధరావతు సొమ్ము ఆర్‌పిలో 10% లేదా ఎక్కువ (₹ల్లో) | 26.12.2023 నాటికి చెల్లించవలసివున్న మొత్తం బకాయి | రిజర్వు ధర (₹ల్లో) | తనిఖీ తేదీ | వేలం తేదీ మరియు సమయం |
|---|---|---|---|---|---|---|---|---|
| 1. అక్కలాదేవి అంజలి 2. అక్కలాదేవి శ్రీనివాస్ 3. సూర్య శ్రీ అసోసియేట్స్ (దాని ద్వారా యజమాని అక్కలాదేవి అంజలి) | ఆస్తి చిరునామా మొత్తం ఆ ముక్క మరియు పార్సిల్- ఒక 36 చదరపు గజాల (30.10 చ. మీ.) విస్తీర్ణం అవిభక్త మొత్తం 484 చదరపు గజాల స్థలంలో భాగస్వామ్యం చేయండి. గ్రౌండ్‌లో అసంపూర్తిగా ఉన్న ఫ్లాట్ నెం. Gf-2తో పాటు 750 ఉన్న సాయి కృష్ణ రెసిడెన్సీ అంతస్తు చ.అ., ప్లింత్ ఏరియా 100 చ.అ. బాల్కనీ ఏరియా, 10 చ.అడుగు సాధారణ ప్రాంతం, రూ. నం. 149/7 నిడమనూరు గ్రామ పంచాయతీ, విజయవాడ రూరల్, గుండాల సబ్-రిజిస్ట్రీ, కృష్ణా జిల్లా విజయవాడ ఆంధ్రప్రదేశ్ 521104 మరియు సరిహద్దులు ఇలా ఉన్నాయి : సరిహద్దులు: తూర్పు – కనగల గాంధీ ఆస్తి; పశ్చిమం – నర్రా సాంబశివరావు ఆస్తి; ఉత్తరం – గ్రామ పంచాయితీ రోడ్డు; దక్షిణం – బొర్రా సాంబశివరావు ఆస్తి | VJWHL18000087, VJWHL18000088 | 6 డిసెంబర్ 2023 | Rs. 1,92,998.30/- | Rs. 23,28,467.50/- | Rs. 19,29,983/- | 28-02-2024 | 07-03-2024 |

**బహిరంగ వేలం నియమ నిబంధనలు**

1. ఇ–వేలం అమ్మకాలు అధికారిత ఆఫీసర్ ద్వారా ఆన్‌లన్‌లో https://sarfaesi.E-auctiontiger.net వెబ్‌సైట్ ద్వారా SARFAESI చట్టం యొక్క నిబంధనల ప్రకారం ఎయిడ్ మరియు పబ్లిక్ ఇ–వేలం విధానం ద్వారా నిర్వహిస్తున్నారు.
2. ఇక్కడ పైన వివరించిన తేదీ మరియు సమయంలో బహిరంగ ఇ–వేలం నిర్వహించబడుతుంది, పైన పేర్కొన్న సెక్యూరిటిగా ఉంచిన ఆస్తిని **"ఎక్కడ ఉన్నది అక్కడ ప్రాతిపదికన" మరియు "ఏది ఉంటే అదే" స్థితిలో విక్రయించబడుతుంది.**
3. బహిరంగ ఇ–వేలంలో పాల్గొనాలంటే, కొనుగోలుదారులు/బిడ్డర్లు పాన్ కార్డు, ఒకవేళ కంపెనీ అయితే బోర్డు తీర్మానాల మరియు చిరునామా ధృవీకరణ కాపీలతో పాటు సెక్యూర్డ్ ఆస్తుల రిజర్వు ధరలో 10% మొత్తాన్ని రిఫండబుల్ ధరావతు సొమ్ము చెల్లింపు వివరాలను 06/03/2024 లోపు సమర్పించాలి.
4. బహిరంగ ఇ–వేలంలో సఫలం కాని మిగతా బిడ్డర్లందరి ఇఎండిని బహిరంగ ఇ–వేలం ముగిసిన 7 రోజుల లోపు ఎల్‌టిఎచ్‌ఎఫ్ రిఫండ్ చేస్తుంది. ఇఎండికి వడ్డీ చెల్లించబడదు.
5. సఫలమైన కొనుగోలుదారు/బిడ్డరు తన/దాని ఆఫర్‌లో 25% (ఇఎండితో కలుపుకొని) మొత్తాన్ని ముంబయిలో చెల్లించేలా "ఎల్&టి ఫైనాన్స్ హోల్డింగ్స్ లిమిటెడ్" పేరుతో డి.డి./పి.ఒ. రూపంలో 08/03/2024 న 18.00 గంటలకు లేదా ముందుగా, అంటే ఇ–వేలం రోజున లేదా మరుసటి రోజున, అనగా 07/03/2024 న డిపాజిట్ చేయాలి, ఈ డిపాజిట్‌ని ఎల్&టి ఫైనాన్స్ హోల్డింగ్స్ లిమిటెడ్‌తో ధృవీకరించుకోవాలి, ఈ విషయంలో విఫలమైతే, వేలం విఫలమైనట్లుగా భావించబడుతుంది మరియు సఫలమైన సదరు బిడ్డరు యొక్క ఇఎండి జప్తు చేయబడుతుంది. చెల్లించవలసిన మిగతా సొమ్ము, అనగా కొనుగోలు ధరలో 75% మొత్తాన్ని కొనుగోలుదారు స్థిరాస్తి విక్రయం ధృవీకరించబడిన తేదీ నుంచి పదిహేనవ రోజున లేదా చట్టంలోని నిబంధనల ప్రకారం పొడిగించిన వ్యవధి లోపు ఎల్&టి ఫైనాన్స్ హోల్డింగ్స్ లిమిటెడ్‌కి చెల్లించాలి.
6. ఆస్తి తనిఖీ లేదా మరింత సమాచారం కోసం, కాబోయే బిడ్డర్లు అధీకృత అధికారిని అంటే.. పేరు – పి బ్రహ్మానంద్, కాంటాక్ట్ నెం. 9959009966, L&T ఫైనాన్స్ హోల్డింగ్స్ లిమిటెడ్ #T 19 టవర్స్, MG రోడ్ రాణిగంజ్, హైదరాబాద్ – 500003 మరియు సంతోష్ తివారీని సంప్రదించవచ్చు. సంప్రదింపు నం. 9920490126, L&T ఫైనాన్స్ హోల్డింగ్స్ లిమిటెడ్ ఆఫీస్: 6వ అంతస్తు, బృందావన్ బిల్డింగ్, ప్లాట్ నెం 177, కాలినా, CST రోడ్ మెర్సిడెస్ షోరూమ్ దగ్గర, శాంటాక్రూజ్ (తూర్పు), ముంబయ్ – 400 098. ఇ–వేలానికి యొక్క ఏ దశలోనైనా , అధీకృత అధికారి బిడ్ ఆఫర్‌ను ఆమోదించవచ్చు/తిరస్కరిస్తారు/ సవరించవచ్చు/రద్దు చేయవచ్చు లేదా ఇ–వేలానికి ఎటువంటి కారణం చెప్పకుండా మరియు ముందస్తు నోటీసు లేకుండానే పోస్ట్–పోన్ చేయవచ్చు.
7. వర్తించే చట్టం ప్రకారం ఆస్తిని అతని/ఆమె/సంస్థ పేరుతో కన్వే/డెలివర్ చేయడానికి చెల్లించలసివున్న చట్టబద్ధ బకాయిలు, పన్నులు, ఫీజు, స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు తదితర వాటిని కొనుగోలుదార/బిడ్డరు చెల్లించవలసి ఉంటుంది.
8. సదరు బకాయిలు చెల్లించవలసిన బాధ్యత ఉన్న రుణగ్రహీత/గ్యారంటార్లు ఈ విక్రయ నోటీసును సెక్యూరిటి ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు లోని నిబంధన 8 (6) కింద నోటీసుగా పరిగణించవలెను.
9. పైన తెలియజేసిన బకాయిలను పూర్తిగా సదరు ఇ–వేలం తేదీకి ముందుగా చెల్లించవలసిందిగా రుణగ్రహీతలను/సహరుణగ్రహీతలను/గ్యారంటార్‌లను/తనఖాదారులను ఇందుమూలంగా కోరడమైనది. సదరు బకాయిలు చెల్లించడంలో విఫలమైన పక్షంలో సర్ఫేసి చట్టం, 2002లోని నిబంధనల ప్రకారం ఆస్తిని ఎల్&టి ఫైనాన్స్ హోల్డింగ్స్ లిమిటెడ్ విక్రయిస్తుంది.
10. ఎల్&టి ఫైనాన్స్ హోల్డింగ్స్ లిమిటెడ్ నుంచి ముందుగా రాతపూర్వకంగా సమ్మతి తీసుకోకుండా నోటీసులో ప్రస్తావించిన సెక్యూర్డ్ ఆస్తులను విక్రయం, లీజు లేదా ఇతర రూపంలో బదిలీ చేయకుండా రుణగ్రహీతలను/ సహరుణగ్రహీతలను/గ్యారంటార్‌లను/తనఖాదారులను ఇందుమూలంగా నిలువరించడమైనది.

**తేదీ**: 16.02.2024
**స్థలం**: విజయవాడ

సంతకంచేసినవారు
**అధీకృత అధికారి**
ఎల్&టి ఫైనాన్స్ హోల్డింగ్స్ లిమిటెడ్ తరఫున